'సాయిస్ఫూర్తి' విద్యార్థుల పారిశ్రామిక ప్రదర్శన

సర్వారాయ షుగర్స్ లిమిటెడ్ ప్లాంట్ వద్ద సాయిస్ఫూర్తి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు

సత్తుపల్లిటౌన్, మార్చి 22: స్థానిక సాయిస్ఫూర్తి ఇంజినీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ అండ్ డిప్లొమా విద్యార్థులు పారిశ్రామిక శిక్షణలో భాగంగా ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని సర్వారాయ షుగర్స్ లిమిటెడ్ (బాట్లింగ్ యూనిట్) ప్లాంట్‌ను శనివారం సందర్శించారు. విద్యార్థులు సబ్జెక్టుల్లో తెలివితేటలు, నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు ఇటువంటి పారిశ్రామిక సందర్శనలు అవసరమని ప్రిన్సిపాల్ డాక్టర్ పూటుకూరి శేషారత్నకుమారి తెలిపారు. ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగాధిపతి కే.రామకృష్ణప్రసాద్ మాట్లాడుతూ వృత్తిపరమైన తెలివితేటలను సంపాదించడానికి బెస్ట్ బుక్ పరిజ్ఞానం సరిపోదని, మంచి లక్ష్యంతో వెళ్లాలని తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ మంచినీటి వనరుల నిర్వహణ కోసం ఈ దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న రాజేశ్‌రెడ్డికి సన్మానం

రాజేశ్‌రెడ్డిని సన్మానిస్తున్న జేవీఆర్ ఓసీ ఉద్యోగులు

సత్తుపల్లిటౌన్, మార్చి 22: పట్టణంలోని జేవీఆర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులో విధులు నిర్వహిస్తున్న అడిషనల్ మేనేజర్ గౌతమ్ రాజేశ్‌రెడ్డి బదిలీపై బెల్లంపల్లి ఏరియాకు వెళ్తున్నారు. శనివారం జేవీఆర్ ఓసీ ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో తీగల క్రాంతికుమార్, బ్రాంచ్ సెక్రటరీ ఆయనను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా క్రాంతికుమార్ మాట్లాడుతూ భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదోన్నతులు అదిరోహించి సంస్థ ప్రగతికి, కార్మిక సంక్షేమానికి చేయూత అందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ బ్రాంచ్ నాయకులు ప్రసన్న, కాచర్ల సమ్మయ్య, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సుదర్శన్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి, ఐవీ.రెడ్డి, సురేశ్, కమిటీ నాయకులు పొట్టి కిరణ్, రషీద్, రమేశ్, మురళీ, నరేందర్, కట్ల వెంకటేశ్వర్లు, రాంప్రసాద్, రాంసింగ్, కోటేశ్వరరావు, రుక్మన్‌రావు, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ జలాల పెంపుపై అవగాహన

మాట్లాడుతున్న భూగర్భ జలశాఖ అధికారులు

రఘునాథపాలెం, మార్చి 22 : ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకొని భూగర్భ జలశాఖ ఆధ్వర్యంలో శనివారం రఘునాథపాలెం గ్రామంలో రైతులు, విద్యార్థులకు భూగర్భ జలాల వినియోగం, నిర్వహణ, పెంపుదల, రీచార్జ్ పద్ధతులపై అవగాహన కల్పించారు. భూగర్భ జలశాఖ అసిస్టెంట్ హైడ్రోలోజిస్ట్ జీ విష్ణు మాట్లాడుతూ జీవకోటికి ప్రాణాధారమైన నీటిని పొదుపుగా ఉపయోగించుకోవాలని సూచించారు. ఎంపీడీవో అశోక్‌కుమార్, తహసీల్దార్ లూథర్‌విల్సన్, భూగర్భ జలశాఖ అధికారులు నరేశ్, శిల్ప, నాగవేణి, జీ నగేశ్, నర్సింహారావు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **వైరా బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిష్టర్ తనఖా చేయించుకొ **గాలి నాగరాజు**, S/o : బ్రహ్మయ్య, వయస్సు: 37సం॥లు, వృత్తి : వ్యాపారం, నివాసం : వల్లాపురం గ్రామము, ముదిగొండ మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి: ఖమ్మం జిల్లా, ఖమ్మం రూరల్ సబ్ రిజిష్టారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా, ముదిగొండ మండలము, వల్లాపురం రెవిన్యూ పరిధిలోని, వల్లాపురం గ్రామ పంచాయితి పరిధిలోని, వల్లాపురం గ్రామము నందు గల ఇ.నెం. 2-62, భాతీ స్థల యక్తముగా గల మొత్తం విస్తీర్ణం. 350-66 చ॥గజములు = 293.16 చ॥మీటర్లు R.C.C. Roof House Plinth Area గల వైశాల్యం. 139-39 Sq.Fts, A.C. Sheet Roof Area వైశాల్యం. 164-15 Sq.Fts, (Including Toilets) గృహము నిర్మాణ వైశాల్యము అందుగల ఎల్క్ట్రికల్ ఫిట్టింగ్స్, విద్యుత్ సర్వీస్ మరియు సమస్త శానిటరి, పిక్చర్స్ సహా **డాక్యుమెంట్ నెం. 530/2025**, గల అట్టి స్థిరాస్తికి హద్దులు : **తూర్పు :** GP Road, **పడమర :** House of Mekala Bharathi Reddy, **ఉత్తరం :** House of Nallamothu Mangathayaramma, **దక్షిణం :** House of Gali Nagaraju.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **వైరా బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిష్టర్ తనఖా చేయించుకొ **బిట్కాల ఇందిర**, W/o : **రామకృష్ణ**, **వయస్సు:** 37సం॥లు, **వృత్తి :** గృహిణి, **నివాసం :** ఇ.నెం. 9-118, పాండురంగాపురం, బల్లేపల్లి, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి: ఖమ్మం జిల్లా అశ్యూరెన్సుల రిజిష్టారు, ఖమ్మం జాయింట్ సబ్ రిజిష్టారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం రెవిన్యూ జిల్లా, ఖమ్మం అర్బన్ రెవిన్యూ మండలం, ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ ఏరియాలో మల్లెమడుగు రెవిన్యూ సర్వే నెంబరు 274/అ మింజుమలే, ప్లాటు నెం. 80 Part (East Part), విస్తర్ణం. 74-75 చ॥గజములు = 62-50 చ॥మీటర్లు, (Nearest H.No. 13-6-126, Vidya Nagar, Kaikondaigudem), **డాక్యుమెంట్ నెం. 11845/2023** గల అట్టి స్థిరాస్తికి హద్దులు : **తూర్పు :** ప్లాటు నెం. 57/A, **పడమర :** ప్లాటు నెం. 80 Part, **ఉత్తరం :** ప్లాటు నెం.79, **దక్షిణం :** 20'-0'' వెడల్పు గల రోడ్డు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

★**త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు** వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-330663-All

PLOT FOR SALE

★**విజయవాడ హైవే చౌటుప్పల్ దగ్గర** RRRకు ఆనుకుని ఉన్న HMDA వెంచర్‌లో 167 గ॥ 22 లక్షలు మాత్రమే. ఫ్రీ రిజిస్ట్రేషన్. 9154102338.
NT-331068

EAPCET NEET
ONLINE CRASH COURSE
30 days @ Rs 8888/-
TEST SERIES
5 Grand Tests @ 888/-
50% Discount Today
Call: 8645 322 633
Jatadhara Ed Tech

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

రెండు వారాల్లో ప్లాస్టిక్‌రహితంగా కలెక్టరేట్

కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

శిక్షణా కలెక్టర్ మృణాల్ శ్రేష్టను సన్మానిస్తున్న కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అధికారులు, మాట్లాడుతున్న శ్రీజ

మామిళ్లగూడెం, మార్చి 22: రానున్న రెండు వారాల్లో సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ప్లాస్టిక్ వాడకం పూర్తిగా నిషేధించాలని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు డాక్టర్ పి.శ్రీజ, పి.శ్రీనివాసరెడ్డి, శిక్షణా కలెక్టర్ మృణాల్ శ్రేష్టతో కలిసి పరిపాలనకు సంబంధించిన అంశాలపై సమీక్షించారు. వచ్చేవారం నుంచి జిల్లాలో గర్ల్ స్లైడ్ పర్యటనలు ప్రారంభం కావాలని, ఆడపిల్లలు పుట్టిన ఇండ్లకు జిల్లా అధికారులు వెళ్తారని, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపి స్వీట్ బాక్స్, జిల్లా యంత్రాంగం తరపున చిన్న సందేశం అందించి రావాలన్నారు. ప్రతి జిల్లా అధికారి మధ్యాహ్న భోజనాన్ని పర్యవేక్షించాలని, ఇప్పటికే పర్యటన కొనసాగిస్తున్నారని అభినందించారు. సమావేశంలో జడ్పీ సీఈవో దీక్షా రైనా, డీఆర్‌వో పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో అరుణ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మృణాల్ శ్రేష్ట సేవలు అభినందనీయం

మామిళ్లగూడెం, మార్చి 22: విధుల నిర్వహణలో మానవీయ దృక్పథం చూపించే అధికారి శిక్షణా సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట అని, జిల్లాలో ఆయన సేవలు అభినందనీయమని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన వీడ్కోల్ సభలో కలెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్లు డాక్టర్ పి శ్రీజ, పి.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబర్‌లో భారీ వరదల సమయంలో ప్రజలకు ఆహారం, తాగునీరు సరఫరా చేయడంలో ట్రైనీ కలెక్టర్ కీలకపాత్ర పోషించారన్నారు. మోడల్ అంగన్‌వాడీల ఏర్పాటు, 10 ప్రభుత్వ పాఠశాల్లో గార్డెనింగ్, 200మంది విద్యార్థులకు ఉపయోగపడేలా కోడింగ్ ల్యాబ్, లైబ్రరీ నిర్మాణం, మహిళా సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్సీలో కంప్యూటర్ల శిక్షణ, ఐఐటీ శిక్షణ వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా పని చేశారన్నారు. మృణాల్ శ్రేష్ట మాట్లాడుతూ ఎనిమిది నెలల కాలం ఖమ్మంజిల్లా శిక్షణ కలెక్టర్‌గా పని చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. జిల్లాస్థాయి అధికార యంత్రాంగం నుంచి క్షేత్రస్థాయి అధికారుల వరకు సహకారం ఎంతో బాగుందన్నారు. అనంతరం కలెక్టర్‌తోపాటు వివిధ శాఖల జిల్లా అధికారులు మృణాల్ శ్రేష్టను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో దీక్షా రైనా, డీఆర్‌వో పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో అరుణ, టీజీవో అధ్యక్షుడు కస్తాల సత్యనారాయణ, అధికారులు పాల్గొన్నారు.

నోటరీ న్యాయవాద సంఘ కార్యవర్గం ఎన్నిక

అమర్‌చంద్

శ్రీనివాస్‌చౌదరి

ఖమ్మం లీగల్, మార్చి 22: ఖమ్మంజిల్లా నోటరీ న్యాయవాదుల సంఘం కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షుడిగా పారుపల్లి అమర్‌చంద్, ఉపాధ్యక్షుడిగా తోటకూరి శ్రీనివాసరావు, కన్నేటి వెంకటరమణరావు, ఎన్.రమాదేవి, ప్రధాన కార్యదర్శిగా కొండపల్లి శ్రీనివాస్‌చౌదరి, సంయుక్త కార్యదర్శులుగా నారాయణస్వామి, బొడ్డు రాములు, కోశాధికారిగా రెడ్డయ్య ఎన్నికయ్యారు. ఈసీ సభ్యులుగా టి.రవికిరణ్, సిద్దిక్‌అలీ, పి.వెంకటేశ్వర్లు, అన్సారీ, గౌరవ సలహాదారులుగా కొల్లి సత్యనారాయణను ఎన్నుకున్నారు.

ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్ల తొలగింపు

మామిళ్లగూడెం, మార్చి 22 : ఖమ్మం నగరంలో ద్విచక్రవాహనాలు, ప్రధానంగా బుల్లెట్ వాహనాలకు మోడిఫైడ్ సైలెన్సర్లను తొలగించినట్లు ట్రాఫిక్ సీఐ మహేష్‌బాబు తెలిపారు. శనివారం ట్రాఫిక్ పోలీసుల తనిఖీల్లో భాగంగా 20 వాహనాలకు తొలగించి ఒక్కొక్కరికి రూ.వెయ్యి జరిమానా విధించినట్లు పేర్కొన్నారు.

పంటలను పరిశీలించిన ఏడీఏ

మధిర(చింతకాని) మార్చి 22: చింతకాని మండలంలోని పాతర్లపాడు, రేపల్లెవాడ గ్రామాల్లోని నాగార్జునసాగర్ కెనాల్ పరిధిలోని ఆయకట్టు పరిధిలో మొక్కజొన్న, వరి పంటలను మధిర డివిజన్ వ్యవసాయ ఉపసంచాలకులు స్వర్ణ విజయ చంద్ర శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాగుచేసిన పంటలకు ఏ మేరకు నీటి తడులు కావాలని రైతులు అడిగి తెలుసుకున్నారు. ఈ నెల చివరి నాటికి సాగర్ జలాలు విడుదల చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏవో మానస, విస్తరణ అధికారి తేజ పాల్గొన్నారు.

ప్రశాంతంగా రెండోరోజు టెన్త్ పరీక్షలు

ఎర్రుపాలెం, మార్చి 22: మండలంలోని మూడు కేంద్రాల్లో పదోతరగతి పరీక్షలు శనివారం ప్రశాంతంగా జరిగాయి. మొత్తం 466 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కేసులు జరగలేదని ఎంఈవో బీ.మురళీమోహన్‌రావు తెలిపారు.

సమస్యల పరిష్కారం కోసం సీపీఎం ఇంటింటి సర్వే

ఎర్రుపాలెం, మార్చి 22: గ్రామాల్లో పేరుకపోయిన మౌలిక సమస్యలను పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని రామపురం గ్రామంలో సీపీఎం ఇంటింటి సర్వేలో భాగంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేయడం జరిగిందన్నారు. పేదలు ఇళ్లు కట్టుకునే స్తోమత లేక గుడిసెలలో, రేకులషెడ్లలో జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 29న తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టే ధర్నాలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. నాయకులు సగ్గర్తి సంజీవరావు, షేక్ మస్తాన్ పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీల కోసం ప్రజా పోరాటాలు

మాట్లాడుతున్న పొన్నం వెంకటేశ్వరరావు

బోనకల్లు, మార్చి 22: ఆరు గ్యారెంటీ పథకాల అమలు కోసం క్షేత్రస్థాయిలో సీపీఎం ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు చేస్తామని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పొన్నం వెంకటేశ్వరరావు, మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాల్‌రావు అన్నారు. శనివారం స్థానిక వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల భవన్‌లో జరిగిన మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. అధికారం కోసం ఎన్నికలప్పుడు కాంగ్రెస్ అమలుకు సాధ్యం కానీ అనేక హామీలను ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించి ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. మండలంలో 15,500 ఎకరాల్లో మొక్కజొన్న పంటను సాగు చేశారని తెలిపారు. వారబందీ విధానం వలన మండలంలో చివరి ఆయకట్టుకు సాగరనీరు అందక పంటలు ఎండిపోయాయి అన్నారు. దళారులు గ్రామాలలోకి ప్రవేశించక ముందే ప్రభుత్వమే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు దొండపాటి నాగేశ్వరరావు చింతలచెరువు కోటేశ్వరరావు, కిలారు సురేశ్, కారంగుల చంద్రయ్య, తుళ్లూరు రమేశ్, దొండపాటి సత్యనారాయణ, గుగులోత్ నరేశ్, చిట్టిమోదు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

టీకా నిల్వ కేంద్రాన్ని సందర్శించిన వ్యాక్సిన్ మేనేజర్

టీకా నిల్వలను పరిశీలిస్తున్న జిల్లా వ్యాక్సిన్ మేనేజర్

ఎర్రుపాలెం, మార్చి 22: మండలంలోని బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీకా నిల్వ కేంద్రాన్ని జిల్లా వ్యాక్సిన్ మేనేజర్ సీహెచ్.రమణ శనివారం సందర్శించారు. టీకాల ఉష్ణోగ్రత, వీవీఎం స్థితి, ఓపెన్ వైల్ పాలసీ, రికార్డులను పరిశీలించారు. లక్ష్యం సాధించాలని, ప్రతి టీకాను ఆన్‌లైన్ నమోదు చేయాలని, ఈవిన్, యూవిన్ నూరు శాతం పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ప్రశాంత్, సీహెచ్‌వో కాంతమ్మ, నర్సింగ్ ఆఫీసర్ రోజా, నూర్జహాన్ పాల్గొన్నారు.

ఐఐటీ మద్రాస్ యూనివర్సిటీ శిక్షణకు న్యూ లిటిల్ ఫ్లవర్

వైరా, మార్చి 22: ఐఐటీ మద్రాస్ యూనివర్శిటీకి చెందిన పలు కోర్సులను అందించేందుకు వైరా న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాలను ఎంపిక చేస్తున్నట్లు ఐఐటీ మద్రాస్ అసోసియేట్ ప్రొఫెసర్ విగ్నేష్ ముత్త విజయన్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పి భూమేశ్‌రావు ఐఐటీ మద్రాస్ యూనివర్శిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఇందుకు సంబంధించి విద్యార్థులకు 8వారాలపాటు శిక్షణ అందించేందుకు అవసరమైన అంగీకార పత్రాన్ని శనివారం అందజేసినట్లు తెలిపారు. దేశంలో అత్యున్నత సంస్థలో శిక్ష ణ పొందటం వైరా విద్యార్థులకు అద్భుతమైన అవకాశంగా పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని విద్యుర్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

తిరుమలాయపాలెం అభివృద్ధికి కృషిచేయాలి

తిరుమలాయపాలెం, మార్చి 22: జిల్లాలో అత్యంత వెనకబడి ఉన్న తిరుమలాయపాలెం మండల కేంద్రాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని అఖిల పక్షనాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తిరుమలాయపాలెంలో శనివారం సీపీఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష పార్టీ నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. నాయకులు మాట్లాడుతూ తిరుమలాయపాలెంలో సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయాలని, షాపింగ్ కాంప్లెక్స్‌లు నిర్మించాలని, షాదీఖానా, ఎస్సీ కమ్యూనిటిహాల్ పూర్తిచేయాలని, ఐటీఐ, డిగ్రీ కళాశాల మంజూరీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తిరుమలాయపాలెంలో 254 సర్వే నెంబర్‌లో ఆక్రమణలకు గురవుతున్న ప్రభుత్వ భూమిని నాయకులు పరిశీలించారు. సమావేశంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ, సీపీఐ ఎంఎల్ (మాస్‌లైన్), న్యూడెమోక్రసీ, వైస్ఆర్‌టీపీ, కేవీపీఎస్, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

రేషన్‌షాపుల్లో తనిఖీలు

ఖమ్మం రూరల్, మార్చి 22: మండలంలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోగల రేషన్ షాపుల్లో జిల్లా పౌర సరఫరాలశాఖ అధికారి చందన్‌కుమార్, మండల డీటీ విజయ్‌కుమార్‌లు తనిఖీలు నిర్వహించారు. మండంలోని పొన్నెకల్, మున్సిపాలిటీ పరిధిలోని జలగంనగర్ ఏరియాల్లోని రేషన్‌షాపులోలను తనిఖీలు చేశారు. వచ్చే నెల నుంచి సన్నబియ్యం పంపిణీ జరుగుతుందని పేర్కొన్నారు.

మహాసభలు సకాలంలో నిర్వహించాలి

ఖమ్మం కమాన్‌బజార్, మార్చి 22: సీపీఐ ప్రజా సంఘాల మండల, జిల్లా మహాసభలను సకాలంలో నిర్వహించాలని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు అన్నారు. శనివారం ఖమ్మం నగరంలోని జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడారు. గ్రామస్థాయి నుంచి ప్రజాసంఘాల నిర్మాణం చేపట్టాలన్నారు.

పురుగు నివారణ చర్యలు చేపట్టండి

కూసుమంచి, మార్చి 22: మండలంలోని పలు గ్రామాల్లో సాగుచేసిన వరిలో కాండం తొలిచే పురుగు ఆశించి పంటకు నష్టం చేస్తుందని దాని నివారణ చర్యలు చేపట్టక పోతే రైతులు నష్ట పోతారని మండల వ్యవసాయ శాఖ అధికారి రాడుగు వాణి అన్నారు. మండలంలోని మునిగేపల్లిలో వరి పంటను పరిశీలించారు. పొట్ట దశలో ఆశిస్తే గింజ గట్టి పడకుండా ఉంటుందన్నారు.

మహిళలు సాధికారత సాధించాలి

జూనియర్ సివిల్ జడ్జి ఎస్‌కే.అయేషాషరీఫ్

కుట్టుమిషన్లు అందిస్తున్న అయేషాషరీఫ్

సత్తుపల్లిటౌన్, మార్చి 22: మహిళలు అన్ని రంగాల్లో రాణించి సాధికారత సాధించాలని సత్తుపల్లి జూనియర్ సివిల్ జడ్జి ఎస్‌కే.అయేషాషరీఫ్ అన్నారు. శనివారం పట్టణంలోని మలైక ఫౌండేషన్ కార్యాలయంలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. మహిళలు వేధింపులకు గురైతే బ్యాంకు సేవాధికార సంస్థకు ఫిర్యాదు చేసి ఉచిత న్యాయ సహాయం పొందవచ్చన్నారు. మూడేళ్లుగా నిరుపేదలు, అభాగ్యులకు మలైక ఫౌండేషన్ నిర్వాహకురాలు ఎస్‌కే.రెహమాన్‌బీ అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. అనంతరం మలైక ఫౌండేషన్ ద్వారా మహిళలకు ఆమె కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జేఐహెచ్ బాధ్యులు దౌలతున్నిసా, న్యాయవాదులు షేక్ బుజ్జిసాహేబ్, కృష్ణప్రసాద్, కూకలకుంట రవి పాల్గొన్నారు.

రేపటి నుంచి రంజాన్ తోఫా పంపిణీ

మాట్లాడుతున్న మౌలానా షేక్ ముజాహిద్దీన్

మధిర, మార్చి 22: మధిర నియోజకవర్గంలో ముస్లిం సోదరులకు సోమవారం నుంచి రంజాన్ తోఫా పంపిణీ చేయనున్నట్లు ముస్లిం ఐక్య సంఘం సెంట్రల్ కమిటీ అధ్యక్షుడు మౌలానా షేక్ ముజాహిద్దీన్ అన్నారు. శనివారం స్థానిక మసీదులో సంఘ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. ఈనెల 24న ముదిగొండ మండలం, 25న బోనకల్లు. 26 ఎర్రుపాలెం, 27న మధిర మండలంలోని మండల కమిటీల ద్వారా అందజేస్తామన్నారు. సమావేశంలో ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్ సాహెబ్, షేక్ జాకీర్ హుస్సేన్ పాల్గొన్నారు.

అమెరికా ప్రవేశ పరీక్షలో నేహాశివాని ప్రతిభ

శివానికి స్వీట్ తినిపిస్తున్న తల్లిదండ్రులు

ఖమ్మం అర్బన్, మార్చి 22: ఖమ్మం నగరానికి చెందిన రాజా వాసిరెడ్డి నేహాశివాని అమెరికాలోని ప్రతిష్టాత్మక వెస్ట్ వర్జీనియా విశ్వవిద్యాలయంలో ఎండీ జనరల్ మెడిసిన్ విభాగంలో పీజీ సీటు సాధించారు. శనివారం విడుదల చేసిన ఫలితాల్లో డాక్టర్ శివాని ఈ ఘనత సాధించారు. వివిధ దశల్లో నిర్వహించే మెడికల్ లైసెన్సింగ్ ప్రవేశ పరీక్షల్లో, ఇంటర్వ్యూలో ప్రతిభ కనబర్చి మొదటి ప్రయత్నంలోనే సీటు సాధించారు. కార్డియాలజీ, పల్మనాలజీ విభాగాల్లో అనేక పరిశోధనా ప్రాజెక్ట్‌లు నిర్వహించారు. అమెరికాలోని వివిధ విశ్వవిద్యాలయాల్లో ఇంటర్న్‌షిప్ చేశారు. ఈ సీటుతో పాటు నెలకు సుమారు 6వేల డాలర్స్‌పైగా స్టైఫండ్ పొందనుంది. సీటు సాధించిన విద్యార్థినిని తల్లిదండ్రులైన రెజోనెన్స్, సర్వజ్ఞ విద్యా సంస్థల డైరెక్టర్స్ నాగేంద్రకుమార్, నీలిమ అభినందించారు.

ఘనంగా స్మార్ట్‌కిడ్జ్ వార్షికోత్సవం

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మువ్వా విజయ్‌బాబు, శ్రీనివాసరావు

ఖమ్మం అర్బన్, మార్చి 22 : ఖమ్మం నగరంలోని స్మార్ట్‌కిడ్జ్ పాఠశాల 13వ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. టీఎస్ఐడీసీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, ఫెమా కన్వీనర్ మువ్వా శ్రీనివాసరావు, డీఈవో సోమశేఖరశర్మ మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా విద్యార్థులకు ఒత్తిడిలేని విద్యను అందిస్తూ అన్నిరంగాల్లో ఉన్నత శిఖరాలు అధిరోహించేలా తీర్చిదిద్దుతున్